

వైసీపీ అల్లరిమూకల దాడిలో గాయపడ్డ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత



కర్నూలు ఎన్టీఆర్ సర్కిల్‌లో రాస్తారోకో

- ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడి దుర్మార్గం
- నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి
- జర్నలిస్టు యూనియన్ల ఆధ్వర్యంలో రాస్తారోకోలు, ధర్నాలు

గళమెత్తిన కలం

జర్నలిస్టుల ఆందోళనలు హోరెత్తాయి. వైసీపీ రౌడీ మూకల దాడిని జర్నలిస్టులు ముక్త కంఠంతో ఖండించారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. కర్నూలు సహా ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ, మంత్రాలయం, ఆలూరు, కోడుమూరు నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించారు. జర్నలిస్టులకు నిరసనలకు పలు పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీకృష్ణపై దాడికి పాల్పడ్డ రౌడీ మూకలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అన్నారు. సీఎం జగన్ బేషరతుగా జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులు తల్చుకుంటే ప్రభుత్వాలనే మార్చేయగలరని హెచ్చరించారు. అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.

కర్నూలు (కల్చరల్), ఫిబ్రవరి 19: ఆంధ్రజ్యోతి అనంతపురం స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ రౌడీల దాడిని నిరసిస్తూ జర్నలిస్టులు రోడ్డెక్కారు. జర్నలిస్టుల సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాల్లో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. కర్నూలు నగరంలో గాంధీ విగ్రహం వద్ద ధర్నా అనంతరం ఎన్టీఆర్ విగ్రహం సర్కిల్‌లో రాస్తారోకో నిర్వహించారు. టీడీపీ, సీపీఐ, సీపీఎం, సీఐటీయూ, ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, రాయలసీమ విద్యార్థి సంఘం, ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ సహా ప్రజాసంఘాలు, జర్నలిస్టు సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా టీడీపీ కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షుడు ఎమ్మెల్సీ బీటీ నాయుడు, మల్లెల రాజశేఖర్, పాణ్యం టీడీపీ ఇన్‌చార్జి గౌరు చరిత, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జగన్నాథం, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, గోరంట్ల కొండప్ప, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా గౌరవాధ్యక్షుడు ఎన్‌వీ సుబ్బయ్య, జిల్లా అధ్యక్షుడు ఈఎన్ రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి చల్లా నవీన్‌కుమార్ నాయుడు, విరసం నాయకుడు పాణి మాట్లాడారు. జగన్ ప్రభుత్వం వచ్చాక జర్నలిస్టులపై దాడులు పెరిగాయని అన్నారు. జర్నలిస్టులపై దాడుల సంస్కృతి మంచిది కాదని, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వైసీపీ రౌడీ మూకలపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ జి. సృజనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.సుంకన్న, ఏపీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అంజి, కోడుమూరు టీడీపీ యువ నాయకుడు బొగ్గుల దస్తగిరి, సీపీఐ నగర అధ్యక్షుడు రామకృష్ణ, ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్, టీడీపీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు పి.హనుమంతరావు చౌదరి, సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకెపోగు జయన్న, టీడీపీ నాయకులు బుర్రా వెంకటేశ్ నాయుడు, రామాంజినేయులు, ఏబీఎన్ స్టాఫర్ సుంకన్న, 99 టీవీ మస్తాన్, నాగేంద్ర ప్రసాద్, మల్లికార్జున, సబ్ ఎడిటర్లు మనోహర్, తుమ్మల్ సాహెబ్, ఆది నారాయణ, రఘు, రామయ్య, కెమెరా మ్యాన్‌లు శేషఫణి, వీరేష్, మోహన్, శేఖర్, రామ్మోహన్, నాగేశ్, ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు సుబ్రహ్మణ్యం, అంజి, రఫీ, సురేష్, హుస్సేన్, దస్తగిరి, శివకుమార్, అవినాష్, వెంకటేశ్, చిరంజీవి, మధు, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న టీఎస్ఎఫ్ నాయకుడు చంద్రప్ప



ఆదోనిలో ప్లకార్డులతో నిరసన



పత్తికొండలో మాట్లాడుతున్న నాయకులు



కోడుమూరులో నిరసన తెలుపుతున్న నాయకులు



ఎమ్మిగనూరులో రోడ్డుపై బైఠాయించిన నాయకులు



కర్నూలు కలెక్టరేట్ వద్ద



మంత్రాలయంలో..

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న జేఏసీ నాయకులు

కర్నూలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 19: అనంతపురం జిల్లా రాప్తాడులో వైసీపీ బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేయడాన్ని నిరసిస్తూ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట పాత్రికేయులు ధర్నా నిర్వహించారు. విధి నిర్వహణలో భాగంగా సీఎం జగన్ సభకు వెళ్లి ఫొటోలు తీస్తున్న శ్రీకృష్ణపై కొందరు వైసీపీ అల్లరి మూకలు దాడి చేయడాన్ని జేఏసీ నాయకులు ఖండించారు. దాడికి పాల్పడిన వైసీపీ మూకలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జర్నలిస్టు జేఏసీ కన్వీనర్ టీజీ ప్రసాద్, ఏపీ జర్నలిస్టు ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, సాయికుమార్ నాయుడు, రాష్ట్ర నాయకులు, సీనియర్ జర్నలిస్టులు యనమల మద్దిలేటి, చంద్రయ్య, వరప్రసాద్, మంజునాథ్ యాదవ్, విజయ్, ఇస్మాయిల్, మధు, రాజు, రవికుమార్, ఆసిఫ్, వలి, రాఘవేంద్ర, రామకృష్ణ, హుశేన్, సురేష్, చెన్నయ్య, ఖలీల్, శ్రీనివాసులు, పరమేష్, సలాంబాషా పాల్గొన్నారు.



ఆదోనిలో జర్నలిస్టుల మానవహారం



కలెక్టర్‌ను కలిసిన జర్నలిస్టులు

'సవాళ్లను పరిష్కరించడంలో లోకాయుక్త కీలకం'



2023 వార్షిక నివేదికను గవర్నర్‌కు సమర్పించిన రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి

కర్నూలు(లీగల్), ఫిబ్రవరి 19: రాష్ట్రంలో ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించడంలో లోకాయుక్త కీలక పాత్ర వహిస్తోందని రాష్ట్ర లోకాయుక్త తన 2023 వార్షిక నివేదికలో పేర్కొంది. ఈ మేరకు ఆదివారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి, రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు 2023 వార్షిక నివేదికను అందజేసింది. ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడంతోపాటు అనధికార ఇసుక రీచులు, వాటి ఆక్రమణలు, అక్రమ ఇసుక మైనింగ్ వంటి పలు సమస్యలను రాష్ట్ర లోకాయుక్త పరిష్కరించింది. కర్నూలు జిల్లాకు సంబంధించి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో అనైతిక పద్ధతులను పరిష్కరించిందని, విద్యుత్ ప్రమాద బాధితులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించేందుకు రాష్ట్ర లోకాయుక్త విశేషంగా కృషి చేసిందని తమ నివేదికలో తెలియజేసింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది ముఖ్యంగా కర్నూలు జిల్లాకు సంబంధించి ఎక్కువ కేసుల దాఖలుతో రాష్ట్ర వ్యాప్తంగా కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. దీనికి ప్రధాన కారణం ప్రజలలో చైతన్యం పెరగడమేనని, కేసుల పరిష్కారంలో సహకరించిన లోకాయుక్త సిబ్బందికి ప్రభుత్వ శాఖల అధికారులను రాష్ట్ర లోకాయుక్త అభినందించింది. నివేదికను సమర్పించే సమయంలో రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డితోపాటు లోకాయుక్త రిజిస్ట్రార్ టి.వెంకటేశ్వరరెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ సీహెచ్ పోలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విధ్వంసక పాలనపై చర్చకు సిద్ధమా..?

వైసీపీ నేతలకు బీటీ నాయుడు సవాల్



సమావేశంలో మాట్లాడుతున్న బీటీ నాయుడు

కర్నూలు(అర్బన్), ఫిబ్రవరి 19: గడిచిన ఐదేళ్ల పాలనలో జగన్మోహన్‌రెడ్డి విధ్వంసక పాలనపై కొండారెడ్డి బురుజు వద్ద చర్చకు సిద్ధమా అంటూ వైస్సార్సీపీ నాయకులకు ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు సవాలు విసిరారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ తన పాలనలో అంతా విధ్వంసం చేసి ఇప్పుడు సిద్ధం అంటూ సభలు పెడుతున్నారని, ఇంతకూ ఆయన దేనికి సిద్ధం అని ప్రశ్నించారు. సీఎం జగన్‌రెడ్డి, మంత్రివర్గ సభ్యులు కానీ ఈ విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమా? అని ప్రశ్నించారు.

అనంతపురంజిల్లా రాప్తాడులో నిర్వహించిన సిద్ధం బహిరంగ సభలో వైసీపీ గుండాలు ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్‌పై దాడి చేయడం అన్యాయమని అన్నారు. ఎంతో మంది పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు బలగాలు ఉన్నచోటే ఇలా జరిగిందంటే.. దానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రోద్బలం ఉన్నట్లే అని అన్నారు. వెంటనే సీఎం జగన్మోహన్‌రెడ్డిపై ఐపీసీ 307 కింద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్‌లో ఏ2 గా చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, హనుమంతరావుచౌదరి, సత్రం రామక్రిష్ణుడు, సోమిశెట్టి నవీన్, డీ. జేమ్స్, కుంపటి కృష్ణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి అమానుష చర్య

● ఘటనపై స్పందించిన నాయకులు ● జగన్ ప్రభుత్వం తీరును ఎండగట్టిన వైనం



కర్నూలు (కల్చరల్), ఫిబ్రవరి 19: అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరిగిన సీఎం సిద్ధం సభలో స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీకి చెందిన రౌడీ మూకలు మూకుమ్మడిగా దాడి చేయడం అమానుషమని పలువురు నేతలు అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తనకు వ్యతిరేకంగా వార్తలు రాసినా, ధర్నాలు చేసినా, నోరు విప్పి మాట్లాడినా అణచివేసే ధోరణితో ముందుకు పోతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి, పాలకుల దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారానికి వారధుల్లా కృషి చేస్తున్న జర్నలిస్టులను ఇలా దాడులు, దౌర్జన్యాలతో భయభ్రాంతులకు గురిచేయడం హేయనీయమని ముక్త కంఠంతో ఖండించారు.

ఇది ప్రజాస్వామ్యంపై దాడి



ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడిని ప్రజాస్వామంపై జరిగిన దాడిగా భావించాలి. దీన్ని టీడీపీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజాస్వామ్యానికి నాలుగు మూలస్తంభాల్లో ఒకటైన పత్రికల, మీడియా పాత్ర ఎంతో గొప్పది. ప్రజలకు, ప్రభుత్వానికి వారధుల్లాంటి జర్నలిస్టులపై దాడులు సరి కాదు.

- బీటీ నాయుడు, ఎమ్మెల్సీ

ప్రజాస్వామ్యంలో ఉన్నామా... రాక్షస పాలనలో ఉన్నామా..?



ఆంధ్రజ్యోతి అనంతపురం స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ రౌడీ మూకలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది దుర్మార్గమైన చర్య. సీఎం సిద్ధం సభలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, అక్కడ ఉన్న రౌడీ మూకలు ఫొటోగ్రాఫర్‌ను నీది ఏ పత్రిక అని అడిగి మరీ దాడి చేయడం దారుణం. ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణను మూకుమ్మడిగా అరకిలో మీటరు దూరం వరకు తన్నుతూ, కొడుతూ ఈడ్చుకెళ్లడం చూస్తే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా, రాక్షస పాలనలో ఉన్నామా అనే అనుమానం కలుగుతోంది.

- గౌరు చరిత, మాజీ ఎమ్మెల్యే, పాణ్యం టీడీపీ ఇన్‌చార్జి

దాడి దుర్మార్గం : బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకలు దాడిచేయడం దారుణం. సిద్ధం సభ కవరేజ్ కోసం వెళ్లిన ఫొటోగ్రాఫర్ సభలో కవరేజ్‌కోసం వెళ్లిన ఫొటో గ్రాఫర్‌ను వైసీపీ గూండాలు, అల్లరి మూకలు చుట్టు ముట్టి దాడిచేయటం వైసీపీ అరాచక పాలనకు నిదర్శనం. సీఎం జగన్ పాలన చేతగాక అసహనానికిలోనై ఎక్కడ ఓడిపోతాననే భయంతోనే మీడియాపై ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారు. సీఎం జగన్ చేస్తున్న అరాచకాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వైసీపీ అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలి.

జర్నలిస్టులపై దాడులు సిగ్గు చేటు



అనంతపురం జిల్లాలోని రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్టులపై దాడి సిగ్గు చేటు. సిద్ధం సభకు జనాన్ని తరలించేందుకు వైసీపీ చేయని ప్రయత్నమే లేదు. ప్రైవేట్ స్కూళ్ల తరగతులను రద్దు చేసి మరీ స్కూల్ బస్సులను బలవంతంగా లాక్కున్నారు. ఆర్టీసీ బస్సులను కూడా సిద్ధం సభకు మళ్లించడంతో బస్సుల కోసం జనం పడిన కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ప్రజా గొంతుకను వినిపించే మీడియాపై దాడులు చేయడం వైసీపీ విష సంస్కృతికి అద్దం పడుతోంది. అనంతపురం సభలో జరిగిన దాడిని ప్రజలంతా ఖండించాలి. వైసీపీ ఫ్యాన్ రెక్కలను విరిచి తమ శక్తి ఏంటో ప్రజలు నిరూపించే సమయం దగ్గర్లోనే ఉంది.

శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి



వైసీపీని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం : కోట్ల సుజాతమ్మ

ఆంధ్రజ్యోతి విలేకరి కృష్ణపై వైసీపీ నేతలు దాడి చేయడం నిరంకుశ పాలనకు నిదర్శనం. ఈ రాక్షస పాలకులను దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీని ఓడించడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్టీసీ, స్కూల్ బస్సులన్నీ లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారు. వచ్చే ఎన్నికలు వైసీపీ ఓటమి ఖాయం.





రాక్షస పాలనకు నిదర్శనం : తిక్కారెడ్డి

అభివృద్ధి చేతకాని సీఎం జగన్ రెడ్డి దాడులకు పాల్పడుతూ రాక్షస పాలనను తలపిస్తున్నాడు. ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకలు దాడి చేయడం హేయం. ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం, కేసులు పెట్టడం కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం జగన్ రెడ్డికి ఆయన తాత రాజారెడ్డి నేర్పిన విద్య. రాయలసీమను ఏనాడూ పట్టించుకోని జగన్ 99 శాతం హామీలు పూర్తి చేశానని చెప్పుకోవడం సిగ్గు చేటు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

ఫొటో గ్రాఫర్‌పై దాడి హేయమైన చర్య

ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై రౌడీ మూకలు దాడీ చేయడం హేయమైన చర్య. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులు ఎక్కడ రాజకీయ పార్టీలు, సభలు సమావేశాలు పెడితే వెళ్లి ఫొటోలు తీయడం, వార్తలు సేకరించడం రాజ్యాంగం కల్పించిన హక్కు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రశ్నించే వారిపై రోజురోజుకూ దాడులు పెరుగుతున్నాయి.

డీసీసీ అధ్యక్షుడు కే బాబురావు

రాష్ట్రానికి ఇది దుర్దినం...



రాప్తాడులో ఆదివారం జరిగిన దాడి ఘటన రాష్ట్రానికి దుర్దినంగా భావించాలి. మృదు స్వభావి, అజాత శత్రువు. ఎవరికీ హాని చేయని వ్యక్తి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణ. కేవలం ఆంధ్రజ్యోతి బ్రాండ్‌లో ఉన్నాడనే కారణంతో వైసీపీ మూకలు నిస్సిగ్గుగా దాడులు చేయడం బాధాకరం. సీఎం సభలో సిద్ధం అనగానే ఇక్కడ వైసీపీ అల్లరి మూకలు శ్రీకృష్ణపై దాడులు చేశాయి. ప్రపంచాన్ని శాసించానని విర్రవీగిన నీరో చక్రవర్తే నేలకూలాడు.

- చల్లా నవీన్‌కుమార్ నాయుడు, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి

ఇది పాత్రికేయ వృత్తిపై జరిగిన దాడి



ఇది కచ్చితంగా పాత్రికేయ వృత్తిపై జరిగిన దాడే. పాత్రికేయ వృత్తిని వాయిస్ ఆఫ్ ది వాయిస్ లెస్ పీపుల్‌గా వర్ణిస్తారు. ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను వ్యక్తీకరిస్తూ న్యాయం చేసే దిశగా పాత్రికేయులు వృత్తి నిబద్ధత పాటిస్తున్నారు. రాప్తాడు ఎన్నికల సభలో ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేయడం అమానుష చర్య. దీన్ని లోతైన సమస్యగా చూడాలి. దీన్ని ప్రజా సమస్యగా చూడాలి. సీఎం సభకు కర్నూలులోని బస్సులన్నింటినీ తరలించారు. ప్రభుత్వాలు ప్రజా ప్రయోజనాలకు ఆటంకం కలిగిస్తూ, పబ్లిక్ సేవా రంగాన్ని సొంతత జాగీరుగా వాడుకున్న తీరును ఖండించాలి.

- పాణి, విరసం నాయకులు

రక్షణ చట్టాలు అమలు చేయాలి



జర్నలిస్టులపై ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట దాడులు జరుగుతూనే ఉన్నాయి. తమకు వ్యతిరేకంగా వార్తలు రాసినా, ఫొటోలు వచ్చినా వైసీపీ నాయకులు భరించలేకపోతున్నారు. ప్రభుత్వంలోని తప్పులను ఎత్తిచూపడం, ప్రజలకు న్యాయం జరిగేలా చూడటం జర్నలిస్టుల బాధ్యత. కానీ మీడియా స్వేచ్ఛను హరిస్తూ దాడులకు పాల్పడుతూ, బెదిరింపులకు దిగడం సరైంది కాదు. రాప్తాడు దుండగులను వెంటనే గుర్తించి, వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలి. జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాలను అమలు చేయాలి.

- ఈఎన్ రాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు

రెచ్చగొట్టేందుకే సిద్ధం సభ పెట్టారా..?



సిద్ధం సభ దేనికి పెట్టారు..? రౌడీలను రెచ్చగొట్టేందుకే పెట్టారా...? గూండాలను దాడులు చేసేందుకు పెట్టారా..? ఇదే జగన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇదే ఆంధ్రజ్యోతి పెద్దపెద్ద ఫొటోలు వేసి కవర్ చేసింది. ఆరోజు ఏమీ మాట్లాడలేదేం..? సిద్ధం సభలో ఫొటోగ్రాఫర్‌ను ఏ పత్రికో అడిగి తెలుసుకొని మరీ దాడి చేయడం దుర్మార్గమైన చర్య. ఇది రౌడీ రాజ్యానికి నిదర్శనం. ఆయనకూ ఒక చానెల్, ఒక పత్రిక ఉంది. ఇది గ్రహించాలి. నిందితులను అరెస్టు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. శ్రీకృష్ణకు పూర్తి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలి.

- గోరంట్ల కొండప్ప, ఐజేయూ జాతీయ కమిటీ సభ్యుడు

జగన్ ప్రభుత్వంలో దాడులు పెరిగాయి..



జగన్ ప్రభుత్వంలో జర్నలిస్టులపై దాడులు పెరిగాయి. రాప్తాడులో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. అది మారుమూల ప్రాంతంలో జరిగిన దాడి కాదు, చోటామోటా నేతలు పాల్గొన్న సభ కాదు. ఎమ్మెల్యేలు, మంత్రుల సభ కూడా కాదు. సాక్ష్యాత్తు సీఎం పాల్గొన్న సభలో ఫొటోగ్రాఫర్‌పై రౌడీ మూకలు దాడి చేయడం బాధాకరం. జగన్‌రెడ్డి ప్రజలకు ముఖ్యమంత్రా, రౌడీలకు ముఖ్యమంత్రా..? ఆయనకు వ్యతిరేకంగా ఎవరైనా సభలు, సమావేశాలు, ధర్నాలు చేసినా, ఫొటోలు తీసినా, మీడియాలో రాసినా ఆయనకు మింగుడు పడటం లేదు. తక్షణం తన పోకడలు, విధానాలు మార్చుకొని సీఎం వెంటనే దాడి చేసిన వారిని అరెస్టు చేయించాలి.

- జగన్నాథం, సీపీఐ రాష్ట్ర నాయకుడు

జర్నలిస్టులకు సీపీఎం అండగా నిలుస్తుంది



రాప్తాడు దాడి ఘటనను సీపీఎం తీవ్రంగా ఖండిస్తోంది. ముఖ్యమంత్రి ఈ అంశంపై వెంటనే స్పందించాలి. దుండగులను గుర్తించి వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలి. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు చేసే పోరాటాలకు సీపీఎం అండగా నిలుస్తుంది. రాజ్యాంగానికి విరుద్ధంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారు. అధికారంలో ఎవరైనా ఉండవచ్చు. రేపు దిగిపోవచ్చు. కానీ అధికారంలో ఉన్నామనే అహంభావంతో దాడులకు పాల్పడితే ప్రజలే బుద్ధి చెబుతారు.

- గౌస్ దేశాయ్, సీపీఎం జిల్లా కార్యదర్శి

ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా..?

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ మీద దాడితో మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా.. లేక ఆటవిక రాజ్యాంలో ఉన్నామా అనే అనుమానం కలుగుతోంది. ఈ దాడి హేయమైన చర్య. రాజ్యాంగ హక్కులను జగన్ ప్రభుత్వం హరించి వేసింది. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపే జర్నలిస్టులపై దాడి చేసిన వైసీపీ గూండాలపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలి.

జె. లక్ష్మీనరసింహ యాదవ్, నంద్యాల డీసీసీ అధ్యక్షుడు

జర్నలిస్టులపై దాడులు పిరికి చర్య నేషపోగు కిరణ్మయి



కోడుమూరు: ఆంధ్రజ్యోతి అనంతపురం స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకలు దాడులు చేయడం పిరికి చర్య అని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నేషపోగు కిరణ్మయి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ రాప్తాడులో నిర్వహించిన సీఎం జగన్ సిద్ధం సభలో విధులు నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై కక్ష కట్టి వైసీపీ గూండాలు ఆటవికంగా దాడులకు పాల్పడటం సిగ్గు చేటన్నారు. జర్నలిస్టులపై దాడులను ఖండించాల్సిన ముఖ్యమంత్రి జగన్ మరింత రెచ్చగొట్టేలా మాట్లాడుతుండటం ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.



కర్నూలు కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు, ప్రజా సంఘాల నిరసన

రాప్తాడు ఘటన పునరావృతం కాకుండా చూడాలి



రాప్తాడులో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడిని అన్ని వర్గాలు ఖండించాలి. నిందితులపై కేసులు నమోదు చేసి, కఠిన శిక్షలు విధించే వరకు పోరాటాలు చేయాలి. రాప్తాడు ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ఈ సమస్యను జాతీయ స్థాయి వరకు తీసుకుపోయి శ్రీకృష్ణ కుటుంబానికి న్యాయం చేయాలి. శ్రీకృష్ణ కుటుంబానికి మేము అండగా ఉంటాం.

- మల్లెల రాజశేఖర్, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు

'జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి'

కర్నూలు (కల్చరల్), ఫిబ్రవరి 19: జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని, ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టులకు రక్షణ చట్టాలను అమలు చేయాలని ఫోటో, వీడియో జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మీసాల రామస్వామి అన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకలు చేసిన దాడిని నిరసిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ జి. సృజనకు ఆయన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకూ జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యుడు రవి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడి అప్రజాస్వామికం



అనంతపురం జిల్లా రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేయడం అప్రజాస్వామికం. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్రంలో జర్నలిస్టులు, అమాయక ప్రజలపై దాడులు చేసేందుకే సీఎం జగన్‌రెడ్డి సిద్ధం సభలను నిర్వహిస్తున్నారు. దాడులు, దౌర్జన్యాలు వంటి హత్యా రాజకీయాలకు పాల్పడటం హేయమైన చర్య. తక్షణమే వైసీపీ మూకలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- టీడీపీ సీనియర్ నేత విష్ణువర్ధన్‌రెడ్డి

పిరికి పందల చర్య

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై జరిగిన దాడి పిరికి పందల చర్య. విధి నిర్వహణలో సభలో ఫొటోలు తీస్తున్న కృష్ణపై దాడి పథకం ప్రకారమే జరిగింది. ఒక పత్రికకు అధిపతిగా ఉన్న సీఎం జగన్ బహిరంగ సభలోనే మీడియాపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య. దాడి చేసిన అల్లరిమూకలపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలి.

- మూల్పూరి ప్రభాకర్ చౌదరి, ఏపీజేఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి

ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం



బనగానపల్లె, ఫిబ్రవరి 19: సీఎం జగన్ 58 నెలల పాటు నిరంకుశ పాలనలో కష్టాలు అనుభవిస్తున్న ప్రజలు ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జగన్ సిద్ధం సభ దృశ్యాలు చిత్రీకరించేందుకు వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకలు దాడి చేయడం అమానుషం అన్నారు. ఇలాంటి వ్యక్తి మనకు సీఎం కావడం సిగ్గుచేటని అన్నారు. జగన్ రూ10లు ఇచ్చి వంద రూపాయలు దోచుకుంటున్నాడని అన్నారు. 58 నెలల పాలనలో రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి లేదని, ఎక్కడ చూసినా వైసీపీ విధ్వంసం కనిపిస్తోందని అన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బందిపెట్టి ఆర్టీసీ, ప్రైవేటు బస్సులను బలవంతంగా రాప్తాడు సభకు తరలించారని అన్నారు. టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేసి వాటిని పేర్లు మార్చి తాను ఏదో కొత్తపథకం ఇస్తున్నట్లు డబ్బా కొట్టుకుంటున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాకు చెందిన సబ్‌ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించారన్నారు. చంద్రబాబు పేరు చెబితే దళితులకు సబ్‌ప్లాన్ నిధులు రుణాలు, నిరుద్యోగ భృతి, 1.50 లక్షల టీచర్ పోస్టులు రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపుకుంకుమ, చంద్రన్న బీమా, అమరావతి రూ. 16 లక్షల కోట్ల పెట్టుబడులు, 10లక్షల ఉద్యోగాలు పోలవరం గుర్తుకు వస్తాయన్నారు. జగన్ పేరుచెబితే బాబాయి వైఎస్ వివేకానందరెడ్డిపై గొడ్డలిపోటు పొడిచి హత్య చేయడం, కోడికత్తి శ్రీను, ప్రభుత్వ టెర్రరిజం, ల్యాండ్, మైనింగ్, శాండ్, వైన్ మాఫియా గుర్తుకు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బురానుద్దీన్, కాశీంబాబు, రాయలసీమ సలాం, పూలకాశీం, అల్తాఫ్‌హుసేన్, నియాజ్‌హుసేన్, గొండా రజాక్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం
గౌరు దంపతులు



మాట్లాడుతున్న గౌరు దంపతులు, మల్లెల రాజశేఖర్

కల్లూరు, ఫిబ్రవరి 19: రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని పాణ్యం టీడీపీ ఇన్‌చార్జ్ గౌరుచరిత, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం తమ స్వగృహంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌తో కలిసి గౌరు దంపతులు సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం స్వర్ణయుగం పాలన.. వైసీపీ రాతియుగం పరిపాలనపై చర్చకు సిద్ధమని గౌరు దంపతులు అన్నారు. రాష్ట్రంలో సిద్ధం అంటూ సభలు అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని రూ.10 ఇచ్చి వంద దోచేసి సంక్షేమం అంటున్నారని ఆరోపించారు. అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తూ సామాజిక ద్రోహం చేస్తున్న జగన్‌కు మాట్లాడే అర్హతలేదన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్టీసీ, స్కూల్ బస్సులు లాక్కుని జనాలను బలవంతంగా రాప్తాడు సభకు తరలించారని విమర్శించారు. వార్తల కవరేజీకి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ మీద వైసీపీ రౌడీమూకలతో ఎందుకు దాడిచేశారో చెప్పాలని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోని 120 సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పెరుగు పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, కాసాని మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


హత్యాయత్నం కేసులో ఐదేళ్ల జైలు శిక్ష

నంద్యాల క్రైం, ఫిబ్రవరి 19 : బనగానపల్లె సర్కిల్ నందివర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుకూరు గ్రామానికి చెందిన గోవర్దన్ అనే నిందితుడికి హత్యాయత్నం కేసులో నంద్యాల రెండో అడిషనల్ అసిస్టెంట్ సీనియర్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. పలుకూరు గ్రామంలో గోవర్దన్ అదే గ్రామానికి చెందిన ఓ మహిళను ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి వైర్‌తో గొంతు బిగించి చంపేందుకు ప్రయత్నించాడని 2019లో నందివర్గం పోలీసు స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు మీద దర్యాప్తు చేసిన ఎస్సై కె. శ్రీహరి విచారణ అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు పరిచారు. కేసు విచారణలో నేరం రుజువైనందున న్యాయాధికారి నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్షతోపాటు రూ.3,500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు విచారణలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. వివేకానందరెడ్డి ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు.

జగన్‌ను ఇంటికి పంపడమే లక్ష్యం

● వైసీపీ పాలనలో చెలరేగిపోతున్న మద్యం, ఇసుక మాఫియాలు

● మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి



కర్నూలు(ఎడ్యుకేషన్),ఫిబ్రవరి 19: మనందరి అజెండా, లక్ష్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపడమే కావాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బైరెడ్డి ఫంక్షన్ హాలులో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు సైతం అసంతృప్తితో ఉన్నారన్నారు. అధికార పార్టీ నాయకులు భూకబ్జాలకు పాల్పడితే.. వాటిని అరికట్టాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియా పెట్రేగిపోతున్నారని అన్నారు. ఇంటి మరమ్మతులకు కూడా ప్రజలకు ఇసుక దొరకడం లేదంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో ఇట్టే అర్థం అవుతున్నదని అన్నారు. జగన్ పాలనలో ఉద్యోగులు, కార్మికులు నలిగిపోతున్నారని, వీరిలో ఒక్కరు కూడా వైసీపీకి ఓటేసే పరిస్థితి లేదన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాలు దొరక్క విలవిల్లాడుతున్నారని, ఎన్నికల ముందు సీఎం తూతూ మంత్రంగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని బైరెడ్డి ఆరోపించారు. ఇది అప్లికేషన్ల డబ్బు దండుకోడానికే తప్ప.. ఉద్యోగాలను భర్తీ చేసేందుకు కాదన్నారు. ఎమర్జెన్సీ పెట్టినప్పుడు కూడా దేశంలో ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఈ రాష్ట్రాన్ని ఎవరూ బాగుపరచలేరని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఒక ప్రాజెక్టునైనా కట్టారా? అని సీఎం జగన్‌ను బైరెడ్డి ప్రశ్నించారు. పోలవరం తల నరికి మొండాన్ని వేరు చేశారన్నారు. ప్రపంచంలోనే రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పరిపాలన కొనసాగుతుందని ఆయన ఆరోపించారు. రాయలసీమ ఎడారిగా మారిందని కనీసం ఒక ప్రాజెక్టును కూడా నిర్మించలేదని అన్నారు. అలగనూరు ప్రాజెక్టు తెగితే.. కనీసం దానికి మరమ్మతులు చేపట్టే పరిస్థితులు లేవన్నారు. గుండ్రేవులకు నిధులు కేటాయించలేదన్నారు. కృష్ణానదిపై తీగల వంతెన వద్దని, బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తే.. 60 టీఎంసీల నీరు నిల్వఉంటుందని చెబితే.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రి, ప్రధానమంత్రి పట్టించుకోలేదన్నారు. కరువు నివారణ చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇంటి పన్నులు అమాంతంగా పెంచేశారని, కరెంటు బిల్లులు కట్టలేక పేద, మధ్యతరగతి ప్రజలు అల్లాడుతున్నారని తెలిపారు. పేదల ఇళ్లకు అధిక కరెంటు బిల్లులు వస్తుండటంతో తమకు చెందాల్సిన అమ్మఒడి, ఆసరా, చేయూత వంటి పథకాలను రద్దు చేస్తుండటంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని బైరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్రపతిని కలిసిన టీజీ వెంకటేశ్



కర్నూలు (కల్చరల్), ఫిబ్రవరి 19: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము టీజీ వెంకటేశ్‌కు సంసద్ మహారత్న అవార్డు జ్ఞాపికలను, ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. 2019 నుంచి 2022 వరకు ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా అత్యుత్తమ సేవలు అందించిన టీజీ వెంకటేశ్‌కు ప్రైమ్ పాయింట్ ఫౌండేషన్ అనే సంస్థ ఈ అవార్డును ప్రకటించింది.

ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు

కర్నూలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 19: అర్హులైన జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఈ నెల 26 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ విజయకుమార్ రెడ్డి సోమవారం తెలిపారు. రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పని చేస్తూ అక్రిడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులకు హౌసింగ్ స్కీం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

శివాజీ శోభా యాత్రను ప్రారంభించిన టీజీ భరత్



శివాజీ శోభా యాత్రను ప్రారంభిస్తున్న టీజీ భరత్

కర్నూలు(కల్చరల్), ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నగరంలోని బండిమెట్టలోని బాల శివాజీ యూత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వేడుకల్లో టీడీపీ కర్నూలు ఇన్‌చార్జి టీజీ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం శోభాయాత్రను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్యం ఉందంటే అందుకు ఛత్రపతి శివాజీయే కారణమని అన్నారు. శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రం, హైదరాబాదులో శివాజీ విగ్రహానికి తమ టీజీవీ గ్రూప్స్ నుంచి విరాళాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలలితా పీఠం పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్యం స్వామి, బాల శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తా: టీజీ భరత్

కర్నూలు(అర్బన్): ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని టీడీపీ కర్నూలు ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. సోమావారం నగరంలోని 12 వార్డులోని సీటి రోస్ హోటల్, వడ్డెగేరిల్లో టీజీ భరత్ భరోసాయాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని, సంక్షేమ పథకాల పేరుతో డబ్బులు ఇచ్చి నిత్యావసర సరకుల ధరలు, పన్నులు, కరెంట్ బిల్లులు రూపంలో ప్రజలపై భారం మోపారని వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుపాల్ బాబు, చిన్నమ్మ, తారనాథ్, ఈశ్వర్, పెంచలయ్య, పండు, శ్రీనివాస్, ఆనంద్, అభిలాశ్, కనసేన రాయల సీమ కన్వీనరు పవన్, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం



శ్రీవారి కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

కర్నూలు(కల్చరల్), ఫిబ్రవరి 19: సంకల్‌బాగ్‌లోని హరిహర క్షేత్రంలో కొనసాగుతున్న శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం శ్రీవారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. టీటీడీ వేద పండితుడు కమల సాయినాథ శర్మ నేతృత్వంలో, వేద మంత్రోచ్ఛారణల శాస్త్రోక్తంగా ఈ వేడుక జరిపించారు. ఆధ్యాత్మిక ప్రవచన కర్త కళ్లే వేణు గోపాల శర్మ వ్యాఖ్యానం చేస్తుండగా, శాస్త్ర పండితులు వేద మంత్రాల ఘోష మధ్య ఉత్సవమూర్తులకు కల్యాణ వేడుకలను నిర్వహించారు. సాయంత్రం టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సంగీత విభావరి నిర్వహిం చారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను దివ్య మంగళ రథోత్సవంలో నగర వీధుల్లో ఊరేగించారు. ఈ వేడుకల్లో రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్, మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి దంపతులు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరై పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కళ్లే చంద్రశేఖరశర్మ, హెచ్‌కే రాజశేఖర్, గౌరవ సలహాదారుడు హెచ్‌కే మనోహర్‌రావు, బ్రాహ్మణ సంఘం నాయకుడు కల్యాకర చంద్రశేఖర, సభ్యు లు కేజీ ప్రభాకర్, ఉమేష్, బాలసత్యనారాయణ, కేవీ సుబ్బారావు, ఇస్కాల సురేష్, దుర్గాప్రసాద్, సోమనాథ్‌మూర్తి, మామిళ్లపల్లి రాజేశ్, కల్యాకర మురళి, కేవీ భాస్కర్‌రావు, వాయుసేన, మహిళాసేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

వినియోగదారుల చైతన్యంతోనే

హక్కుల పరిరక్షణ : చైర్మన్

కర్నూలు(లీగల్), ఫిబ్రవరి 19: వినియోగదారులు చైతన్యవంతమై ప్రశ్నించినప్పుడే వారికి న్యాయం జరుగుతుందని కర్నూలు జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్మన్ కరణం కిషోర్ కుమార్ అన్నారు. స్థానిక ప్రసూన న్యాయ కళాశాల విద్యార్థులు తమ కోర్సులో భాగంగా సోమవారం స్థానిక వినియోగదారుల జిల్లా కమిషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులపైన చైతన్యవంతమైతే వారికి జరిగే సేవా లోపాలు, మోసాలపై న్యాయ పోరాటం చేసేందుకు వీలుంటుందని, అందుకు న్యాయ విద్యార్థులు సహ కరించాలని ఆయన తెలిపారు. లా కోర్సులు చదివిన వారికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకునే బాధ్యత వారిపైనే ఉందని కమిషన్ సభ్యులు ఎస్.నారాయణ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కమిషన్ మహిళా సభ్యురాలు ఎస్.నజీమా కౌసర్, డీన్ శివకుమార్, లెక్చరర్లు మెహఫూజ్, మెహదీఖాన్ పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలకు 17 మంది గైర్హాజర్

కర్నూలు(ఎడ్యుకేషన్), ఫిబ్రవరి 19: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్స్ ప్రాక్టికల్స్ పరీక్షలకు సోమవారం 17 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆర్‌ఐవో ఎస్‌వీఎస్ గురువయ్యశెట్టి తెలిపారు. జిల్లాలో మొత్తం 2436 మందికి గాను 2419 మంది హాజరయ్యారని తెలిపారు. ఉదయం జరిగిన సెషన్స్‌లో 1313 మందికి గాను 1303 మంది హాజరయ్యారని, మధ్యాహ్నం జరిగిన సెషన్స్‌లో 1123 మందికి గాను 1116 మంది హాజరయ్యారని ఆర్‌ఐవో తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాలను డీఈసీ కమిటీ సభ్యులు ఆర్‌ఐవో, డీవీఈవో, స్క్వాడ్ బృందాలు పర్యవేక్షించినట్లు ఆయన వివరించారు.

చర్యలు తీసుకోవాలి

సి.బెళగల్, ఫిబ్రవరి 19: దళితుల ఇళ్ల రస్తాను అక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ అన్నారు. సోమవారం సి.బెళగల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ నాయకుడు ఆంథోని అధ్వర్యం నిర్వహించిన ధర్నా ఉద్దేశించి రాష్ట్ర దళిత సంఘం నాయకుడు ఆనంద్ మాట్లాడుతూ దళితులపై కక్ష కట్టిన బీరకాయ మునెప్ప దళితుల ఇళ్లకు రస్తా ఇవ్వకుండా బంద్ చేయడం బాధాకరమన్నారు. ప్రకాశ్, జయరాజు, తిక్కన్న ఉన్నారు.

క్రమ శిక్షణకు మారు పేరు

వ్యాయామ ఉపాధ్యాయులు: డీఈవో

కర్నూలు(స్పోర్ట్స్), ఫిబ్రవరి 19: క్రమశిక్షణకు మారుపేరు వ్యాయామ ఉపాధ్యాయులు అని డీఈవో కే.సామ్యూల్ అన్నారు. సోమవారం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన మండల, నియోజకవర్గ కోఆర్డినేటర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఆటల పోటీలు, ఆడుదాం ఆంధ్ర పోటీల ద్వారా సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తెచ్చిన ఘనత వ్యాయామ ఉపాధ్యా యులదేన్నారు. ఎస్‌జీఎఫ్ గేమ్స్ నిర్వహించిన పీడీలకు రూ.5 వేలు అంద జేయాలని ఎస్‌జీఎఫ్ సెక్రటరీకి తెలిపారు.కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జోసెఫ్ లక్ష్మయ్య, జిల్లాలోని మండల నియోజకవర్గాల కోఆర్డినేటర్లు శ్రీనివాసులు, శేకర్, షీరాజ్, వెంకటేశ్వర్లు, సయశ్రీ చందు నాయక్, అస్లాం, విష్ణువర్దన్ రెడ్డి, హరిప్రసాద్, నిర్మల పాల్గొన్నా రు.

ఆలయాల అభివృద్ధికి సహకరించండి: ఎమ్మెల్యే

ఓర్వకల్లు, ఫిబ్రవరి 19: ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఓర్వకల్లులోని చెన్నకేశవ ఆంజనేయస్వామి దేవస్థానం మూడంతస్థుల రాజగోపురం నిర్మాణానికి ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, జడ్పీటీసీ రంగనాథగౌడు, ఎంపీపీ తిప్పన్న, ఉప సర్పంచ్ నాగేశ్వరమ్మ, ఆలయ చైర్మన్ వాసుదేవరెడ్డి, ఈవో మద్దిలేటి పాల్గొన్నారు.

హోరెత్తిన జర్నలిస్టుల నిరసనలు

» శ్రీకృష్ణపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి » ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

అనంతపురం జిల్లా రాప్తాడులో సీఎం జగన్ ఆదివారం నిర్వహించిన సిద్ధం సభ కవరేజీకి వెళ్లిన ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకల దాడిపై జిల్లా వ్యాప్తంగా నిరసనలు హోరెత్తాయి. శ్రీకృష్ణపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని టీడీపీ, కాంగ్రెస్, వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు, పాత్రికేయులు డిమాండ్ చేశారు.

ఓర్వకల్లు, ఫిబ్రవరి 19: ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వైసీపీ మూకలను అరెస్టు చేయాలని పాత్రికేయులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పాత్రికేయుల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి టీడీపీ, జనసేన, సీపీఎం, సీపీఐ ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి తహసీల్దార్ నటరాజ్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఎస్‌ఐ రాజారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, సీపీఎం నాయకులు నాగన్న, షాజహాన్, రమేష్, మాజీ ఎంపీటీసీ నాగరాజు, టీడీపీ నాయకుడు లక్ష్మీకాంతారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ సభలో ఫొటోలు తీసేందుకు వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణను వైసీపీ అల్లరి మూకలు చుట్టుముట్టి వీచక్షణారహితంగా కాళ్లతో తన్నడం, పిడి గుద్దులు గుద్దడం చూస్తే చంపాలనే కుట్ర స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కృష్ణపై దాడి చేసిన రౌడీమూకలపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జీకే మధు, అల్లాబాబు, కురవ జయన్న, శ్రీనివాసులు, రామకోటేశ్వరరావు, జయకృష్ణ, బజారు, పాత్రికేయులు పాల్గొన్నారు.

పాత్రికేయులపై దాడి సిగ్గు చేటు..!

కర్నూలు(కలెక్టరేట్): రాజకీయ నేతలు తమ ప్రతాపాన్ని ఇతర రాజకీయ పార్టీలపై చూపించుకోవాలి గానీ.. పాత్రికేయులపై దాడి చేయడం సమం జసం కాదంటూ రాయలసీమ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. పాత్రికేయులు రాజకీయ నేతలకు ప్రజలకు మధ్య వార్తలు చేరవేసే వారే కానీ ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేని వారు.. ఒకవేళ వారి మేనేజ్మెంట్లు ఉండొచ్చేమో గానీ పాత్రికేయులపై దాడి చేయడం సమంజసం కాదంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

● దాడులు అరికట్టాలి: ఏపీలో జర్నలిస్టులపై రోజురోజుకు దాడులు అధికమవుతున్నాని, దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు తక్షణమే జర్నలిస్టుల రక్షణ కోసం చట్టాలు రూపొందించాలని ఫొటో వీడియో జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మీసాల రామస్వామి, రవిలు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని స్పందన కార్యక్ర మంలో జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని, రక్షణ చట్టాలు రూపొం దించాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

దాడి హేయమైన చర్య

కోడుమూరు: ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ కృష్ణపై వైసీపీ అల్లరి మూకలు దాడి చేయడం హేయమైన చర్య అని సీపీఐ తాలుకా కార్యదర్శి క్రిష్ణ అన్నారు. విలేకరిపై దాడిని నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కోడుమూరు పట్టణంలోని పాతబస్టాండ్‌లో సోమవారం ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి మద్దతుగా టీడీపీ, సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఆర్యవైశ్యసంఘం నాయకులు మద్దతు తెలుపుతూ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం విలేకర్లపై అనేకసార్లు దాడులు జరిగాయని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న విలేకరిపై దాడి చేయడాన్ని టీడీపీ నాయకులు గోపాల్‌నాయుడు, రవీంద్రగౌడ్ ఖండించారు. అనంతరం తహసీల్దార్ గురప్పకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ, ఆర్యవైశ్యసంఘం, ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఏఐఎస్ఎఫ్ నాయకులు మునిస్వామి, రాజు, బాలకిట్టు, నగేంద్ర, రాజేష్, రంగస్వామి, మహేష్, ఖాజా, ఉరుకుందు, నాగరాజు, సతీష్, శ్రీనివాసులు, శేషుకుమార్, కిరణ్, నారాయణ, సోమేష్ పాల్గొన్నారు.

దాడి అమానుషం

కోడుమూరు(రూరల్): ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి అమానుషమని టీడీపీ నాయకులు అన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సభ కవరేజీ కోసం వెళ్లిన ఫొటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ మూకలు దాడి చేసి తీవ్రంగా కొట్టడం దారుణమన్నారు. దాడి ఘటనపై అమడగుంట్ల వెంకటేశ్వర్లు, రాజు, మాదన్న గోరంట్ల తిరు మలనాయుడు, పరమేశ్వరనాయుడు, గిడ్డయ్య అనుగొండ పద్మనాభరెడ్డి, బంకు గిడ్డయ్య స్యాలకుర్తి వెంకటేశ్వర్లు యాదవ్, రాఘవేంద్రయాదవ్ క్రిష్ణాపురం అంజన్ రెడ్డి మండిపడ్డారు. వైసీపీ పాలనలో నాలుగో స్తంభం లాంటి జర్నలిజం మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, రానున్న రోజుల్లో వైసీపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు.

విలేకరులకు జగన్ క్షమాపణ చెప్పాలి

కర్నూలు(అర్బన్): రాప్తాడులో జరిగిన ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ దాడిపై విలేకరులకు వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందేనని రామలసీమ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు అనంత రత్నం మాదిగ అన్నారు. సోమవారం ఎల్బీజీ నగర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జగన్‌రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో ఈ విధంగా విలేకరులపై దాడులు బాధాకరమన్నారు ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి మాదిగ దండోరా తీవ్రంగా ఖండిస్తోందన్నారు.

దాడి అప్రజాస్వామిక చర్య

గూడూరు: సీఎం జగన్ అనంతపురం జిల్లా రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభ కవరేజికి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ రౌడీ మూకలు దాడి చేయడం అప్రజాస్వామిక చర్య అని టీడీపీ కోడుమూరు ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్ అన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకేపోగు ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రౌడీ రాజ్యం రాజ్యమేలుతుందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో మండల, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఎల్.సుధాకర్ రెడ్డి, నాయకులు గజేంద్ర, ఎస్ఏ సలీం, సుందర్‌రాజు, నాగప్ప యాదవ్, మన్నన్ బాషా, రెహిమాన్, తులసి కృష్ణ, సులేమాన్, మునగాల గోపాల్, రవి పాల్గొన్నారు.

● ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వైసీపీ మూకలను శిక్షించాలని కర్నూలు పార్లమెంటు తెలుగుయువత కార్యదర్శి చరణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం గూడూరులో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా చరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగరాజు, చెట్టుకింది నారాయణ, అయ్యవారి నాయుడు, నాగేంద్ర, మద్దిలేటి, మూలగేరి లక్ష్మన్న పాల్గొన్నారు.

● ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వైసీపీ మూకలను కఠినంగా శిక్షించాలని ఏపీయుడబ్ల్యూజే మండల అధ్యక్షుడు ఉరుకుందు డిమాండ్ చేశారు. సోమవారం గూడూరులో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. ఏపీయుడబ్ల్యూజే నాయకులు శ్రీనివాసనాయుడు, కిరణ్ కుమార్, లక్ష్మన్న, ప్రభాకర్ నాయుడు, గిడ్డయ్య పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

సి.బెళగల్: ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిబెళగల్ ఏపీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నాయకులు వెంకప్ప, బడెసా, గిడ్డయ్య, సత్యరెడ్డి, ఫక్కీరన్నలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ఆంధ్రజ్యోతి విలేకర్లనే టార్గట్ చేసి దాడికి పాల్పడడం దారుణమన్నారు, అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, మాణిక్యం మహేశ్, నరసింహుడు, రంగన్న, మద్దిలేటి, సల్మాన్, వీరేష్, శివశంకర్, రాజశేఖర్, దస్తగిరి, యువరాజు పాల్గొన్నారు.



ఓర్వకల్లులో నిరసన వ్యక్తం చేస్తున్న విలేకరులు, ప్రజా సంఘాల నాయకులు



సి.బెళగల్‌లో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న విలేకరులు



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న టీడీపీ నాయకులు



గూడూరులో..

అప్పులు ఫుల్.. సంక్షేమం నిల్

» గౌరు చరిత, మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, ఫిబ్రవరి 19: ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి లేక ప్రజలు అన్ని విధాలా తీవ్రంగా నష్టపోతున్నారని, రాష్ట్రంలో అప్పులు ఫుల్.. సంక్షేమం నిల్ అని పాణ్యం టీడీపీ ఇన్‌చార్జి గౌరు చరితా రెడ్డి, నంద్యాల టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని హుశేనాపురం గ్రామంలోని ఓసీ, బీసీ కాలనీ, మసీదు వీధులలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరికి ఆ కాలనీ నాయకులు, ప్రజలు పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ కరపత్రాలు పంపిణీ చేస్తూ వైసీపీ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ రౌడీ మూకలు దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. ఓటమి భయంతోనే జగన్ రెడ్డి వైసీపీ మూకలను రెచ్చగొట్టి పాత్రికేయులపై దాడులు చేయించడం సరికాదన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, ఎంపీటీసీ చిన్నమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు టీడీపీ మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, కాపు సంఘం యువ నాయకుడు కేవీ మధు, తెలుగు యువత అధ్యక్షుడు రామచంద్రుడు పాల్గొన్నారు.

పార్క్ స్థలంలో ఇళ్ల స్థలాల పంపిణీని ఆపండి : గౌరు చరిత

కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని సర్వే నెంబరు 217లోని మూడు ఎకరాల పార్క్‌స్థలంలో ఇళ్ళపట్టాల పంపిణీని నిలిపేయాలని పాణ్యం టీడీపీ ఇన్‌చార్జ్ గౌరుచరిత కర్నూలు కలెక్టర్ జి.సృజనకు విన్నవించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి గౌరుచరిత కల్లూరు మండలం పందిపాడు, ఓర్వకల్లు మండలం పాలకొలను గ్రామాల సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ మేరకు పందిపాడులోని సర్వే నెంబరు 217లోని 53.30 ఏకరాలను రైతుల నుండి భూమిని హౌసింగ్ కార్పొరేషన్ తీసుకుందన్నారు. 2010 సంవత్సరంలో రూ.2100 డీడీలు కట్టిన దాదాపు 2500 మంది లబ్ధిదారులకు ఒక సెంటు చొప్పున పట్టా ఇచ్చారని తెలిపారు. లేఅవుట్ వేసే సమయంలో ప్రజా అవసరాల కోసం మూడు ఎకరాల పార్క్ కోసం స్థలం వదిలారని సూచించారు. ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో భూమి ఇచ్చిన రైతుల పేరుతో బయటి వ్యక్తులకు, సొంత వ్యక్తులకు పట్టాలు ఇవ్వడానికి రెడీ అవుతున్నారని, ప్రజా అవసరాలు దృష్టిలో ఉంచుకుని పట్టాలు నిలిపేయాలని కలెక్టర్‌కు గౌరుచరిత తెలిపారు. అదేవిధంగా ఓర్వకల్లు మండలం పాలకొలనులో కొందరు మహిళలు గత ఏడేళ్లుగా సర్వే నెంబరు 151లో 2, 3 ఎకరాల్లో భూమి సాగుచేసుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే గౌరుచరిత కలెక్టర్‌కు తెలిపారు. సాగుదారులు పట్టా మంజూరుకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా పనిచేయలేదని, భూమి పీఓబీలో ఉందని కలెక్టర్ అనుమతితో పట్టాలు ఇస్తామని తెలిపారు.. ప్రస్తుతం ఎమ్మెల్యే గ్రామంలో ఇళ్ళస్థలాలు ఇచ్చి స్థలాలు చూపలేదని, ఊరుపక్కనే 10 ఎకరాల్లో లేఅవుట్ అభివృద్ధి చేపట్టారని అన్నారు. కలెక్టర్ చొరవ తీసుకుని పేదలు సాగు చేసుకుం టున్న భూముల్లో అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు ఇప్పించాలని కోరారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న గౌరు చరిత, మల్లెల రాజశేఖర్

నాన్ టీచింగ్ ఉద్యోగులకు టైం స్కేల్ ఇవ్వాలి

కర్నూలు(అర్బన్), ఫిబ్రవరి 19: రాయలసీమ యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగులకు టైం స్కేల్ ఇవ్వాలని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప డిమాండ్ చేశారు. సోమవారం రాయలసీమ యూనివర్సిటీలో ఉపకులపతి సుధీర్‌ప్రేమ్ కుమార్‌ను కలిసి వినతి ప్రతం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 ఏళ్ల పూర్తి చేసు కున్న 105 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు గతంలో టైం స్కేల్ ఇచ్చారని, అయితే 10 ఏళ్ల పూర్తి అయిన వారికి టైం స్కేల్ ఇవ్వకుండా, ప్రభుత్వం పెంచిన జీతాల జీవోలను అమలుపరచకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. టీఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

పులకుర్తిలో పోలీసుల సోదాలు

కోడుమూరు(రూరల్), ఫిబ్రవరి 19: మండలంలోని పులకుర్తిలో సోమవారం వేకువజామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా సీఐ మన్సూరుద్దీన్, ఎస్‌ఐ బాలనరసింహులు అధ్వర్యంలో పోలీసులు అనుమానితులు, రౌడీషీటర్ల ఇళ్లలో సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాబోవు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోడుమూరు, గూడూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎ.గోకులపాడులో మెడికోలు

కర్నూలు(హాస్పిటల్), ఫిబ్రవరి 19: కర్నూలు, కల్లూరు మండల పరిధి లోని నిడ్జూరు, ఏ.గోకులపాడు గ్రామాల్లో కర్నూలు మెడికల్ కాలేజీ కమ్యూనిటీ మెడిసిన్ వైద్యులు సోమవారం పర్యటించారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు హెచ్‌వోడీ డా.సుధాకుమారి, ప్రొఫెసర్ సింథియా శుభ ప్రద ఆధ్వర్యంలో గ్రామాల్లో ఇంటింటికీ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. బీపీ, షుగర్, హీమోగ్లోబిన్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి వ్యాధులను నిర్ధారించారు. బీపీ, షుగర్, వ్యాధి ఉన్నవారు తప్పనిసరిగా క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలన్నారు. సర్వేలో కమ్యూనిటీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నాగరాజు, వెంకటేష్, పీజీలు కార్తిక్, మౌనిక హౌస్ సర్జన్లు హెల్త్ ఇన్‌స్పెక్టర్లు సాయిరాం, మాదవరాజు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

కర్నూలు(న్యూసిటీ), ఫిబ్రవరి 19: నగరంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేశారు. సోమవారం రాయల్‌ఫంక్షన్ హాలులో సుమారు రూ.3 లక్షలకు సంబంధించిన చెక్కును ఎం.క్రాంతికుమార్‌కు ఇచ్చారు. అనంతరం 46వ వార్డులో రూ.1.20 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులకు కార్పొరేటర్ నగరూరు శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేశారు.

కోడుమూరు కోటపై టీడీపీ జెండా ఎగరడం ఖాయం




ప్రజలతో మాట్లాడుతున్న దస్తగిరి

గూడూరు, ఫిబ్రవరి 19: కోడుమూరు కోటపై టీడీపీ జెండా ఎగరడం ఖాయమని టీడీపీ యువ నాయకుడు బోగ్గుల దస్తగిరి అన్నారు. సోమవా రం గూడూరు మండలంలోని పెంచికలపాడు గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ యువ నాయకుడు బొగ్గుల దస్తగిరి ఇంటింటికి వెళ్ళి రాబోవు ఎన్నికల్లో టీడీపీ గెలిపించాలని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు అందించే సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. టీడీపీ నాయకులు కె కృష్ణ, రవి, మాజీ నగర పంచాయతీ వైస్ చైర్మన్ రామాం జనేయులు, జె సురేష్, రేమట వెంకటేష్, టీడీపీ కౌన్సిలర్లు బుడ్డంగలి, కోడుమూరు షాషా వలి, గుడిపాడు మహేశ్వర రెడ్డి, విష్ణు సేన అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?: ఆకెపోగు

గూడూరు, ఫిబ్రవరి 19: గత టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని.. మరీ మీరు సిద్ధమా? అని టీడీపీ కోడుమూరు ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్ వైసీపీకి సవాల్ విసిరారు. సోమవారం గూడూరు పట్టణంలో మండల, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఎల్.సుధాకర్ రెడ్డి, గజేంద్ర ఆధ్వర్యంలో టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఆకెపోగు ప్రభాకర్ సెల్ఫీ ఫొటోలతో సవాల్ విసిరారు. నాయకులు దండు సుందర్‌రాజు, ఎస్ఏ సలీమ్, మన్నన్ బాషా, సులేమాన్, నాగప్ప యాదవ్, మునగాల గోపాల్ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా చిట్టి నరసమ్మ



కర్నూలు(హాస్పిటల్), ఫిబ్రవరి 19: కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా అనాటమి సీనియర్ ప్రొఫెసర్ కె.చిట్టి నరసమ్మ (ఎఫ్ఏసీ)ను నియమిస్తూ సోమవారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డా.నరసింహం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 29న ప్రిన్సిపాల్ పి.సు ధాకర్ పదవీ విరమణ పొందనున్నారు. ఆయన స్థానంలో ప్రిన్సిపాల్‌గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను అనాటమి ప్రొఫెసర్ చిట్టి నరసమ్మకు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ప్రిన్సిపాల్ నుంచి పూర్తి బాధ్యతల నుంచి తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పనులను త్వరితగతిన పూర్తి చేయండి: కలెక్టర్



ఆర్‌యూలో స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

కర్నూలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 19: కలెక్టరేట్‌లో జరుగుతున్న మర్మమతు పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ విభాగం, సునయన ఆడిటోరియంలో జరుగుతున్న మరమ్మతు పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని ఎలక్ట్రిక్ వైర్లు మొత్తం బయటకు కనపడకుండా వైరింగ్ చేయాలన్నారు. ఆమె వెంట డీఆర్‌వో మధుసూదన్‌రావు, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేష్ ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాళ్ల ఏర్పాట్లను పూర్తి చేయండి: రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్‌లు, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా జిల్లా ఎస్పీతో కలిసి కలెక్టర్ లైబ్రరీ బ్లాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాయలసీమ యూనివరిసటీలో 8 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్స్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుం దని అన్నారు. ఆర్‌యూ ఇంజనీరింగ్ బ్లాక్‌లో 4 నియోజకవర్గాలు, లైఫ్ సైన్స్ బ్లాక్‌లో 2 నియోజకవర్గాలకు ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్స్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పత్తికొండ, మంత్రాలయం నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాలులు ఆడిటోరియానికి బదులుగా లైబ్రరీ బ్లాక్‌లో ఏర్పాటు చేయనున్నామన్నారు. మొదటి అంతస్థులో మంత్రాలయం, మూడో అం తస్థులో పత్తికొండ నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్స్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్పీ జి.కృష్ణకాంత్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ అంకన్న, టిడ్కో ఎస్ఈ రాజశేఖర్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ నాగరాజు, పత్తికొండ ఆర్డీవో రామ లక్ష్మి, ఆర్‌యూ లైబ్రేరియన్ నాగభూషణం పాల్గొన్నారు.

స్పందన అర్జీలు పరిష్కరించాలి



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ కమిషనర్

కర్నూలు(న్యూసిటీ), ఫిబ్రవరి 19: స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అడిషనల్ కమిషనర్ పివి.రామ లింగేశ్వర్ ఆదేశించారు. సోమవారం కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో స్పందనలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులు మళ్లీ వస్తున్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. మేనేజర్ చిన్న రాముడు, టిడ్కో అధికారి పెంచలయ్య పాల్గొన్నారు.

బ్యాంకు స్టేట్‌మెంట్ జత పరచాలి

కర్నూలు(హాస్పిటల్), ఫిబ్రవరి 19: ఉమ్మడి కర్నూలు, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉద్యోగాల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్య ర్థులు కొవిడ్-19 కింద సర్వీసు చేసిన ఉద్యోగులు తప్పనిసరిగా బ్యాంకు స్టేట్‌మెంట్ జతపరచాలని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ పి.సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో కొందరు వెయిటేజి మార్కుల నిమ్మితం కోవిడ్-19 కాంట్రాక్టు, అవుట్‌సో ర్సింగ్ కింద గతంలో పని చేసినట్లు సర్వీసు సర్టిఫికెట్లు తప్పనిసరిగా జతపరచారని తెలిపారు. అభ్యర్థులు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కొవిడ్ సర్వీసు కింద పని చేసిన ఉద్యోగుల ప్రభుత్వం ద్వారా పారితోషికం, రెమ్యూనరేషన్ తీసుకున్నట్లు వారి బ్యాంకు ఖాతాలో జమ అయిన స్టేట్‌మెంట్స్ సదరు బ్యాంకు అధికారుల నుంచి సర్టిఫై చేయించి ఇవ్వాలని కోరారు. ఈ స్టేట్‌మెంట్‌ను కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కార్యాలయంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని కోరారు.

ఆదోని

ఆదోని ● పత్తికొండ ● ఆలూరు ● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

దేవనకొండలో ఆరేళ్ల బాలుడికి డెంగీ

దేవనకొండ, ఫిబ్రవరి 19: దేవనకొండ డెంగీ కేసు నమోదైనట్లు సబ్‌యూనిట్ అధికారి సాయిబాబా తెలిపారు. నగరి వీధిలోని ఆరు సంవత్సరాల బాలుడు ఆరు రోజులుగా జ్వరం బారిన పడటంతో కర్నూలు వైద్యశాలకు తరలించారు. పరీక్షల అనంతరం వైద్యులు డెంగీ కేసుగా నిర్ధారించినట్లు తెలిపారు. సూపర్‌వైజర్లు రంగస్వామి, ఏఎన్ఎం మాదమ్మ నగరి వీధిలోని ప్రజలకు అవగాహన కల్పించి, దోమల నివారణకు చర్యలు చేపట్టారు.

ఘనంగా భద్రకాళి, వీరభద్ర స్వామి రథోత్సవం



హోసూరు రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

పత్తికొండ, ఫిబ్రవరి 19 : పత్తికొండ మండల పరిధిలోని హోసూరు భద్రకాళి, వీరభద్రస్వామి రథోత్సవం సోమవారం ఘనంగా సాగింది. వేదమంత్రాల మధ్య స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. సాయంత్రం రథాంగహోమం నిర్వహించి రథోత్సవాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాలతోపాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు రథోత్సవాన్ని తిలకించేందుకు హోసూరుకు తరలివచ్చారు. పత్తికొండ సీఐ మురళీమోహన్ సిబ్బందితో బందోబస్తుచర్యలు చేపట్టారు.

కేఈ శ్యాంబాబు ప్రత్యేకపూజలు : టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు భద్రకాళీ, వీరభద్రస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన కేఈ శ్యాంబాబుకు గ్రామనాయకులు వాకిటి శ్రీనివాసులు, గుడిసెనరసింహులు, జగ్గిలి అంజి స్వాగతం పలికారు.

'దేవాలయ భూముల్లోకి చేర్చారు'

మద్దికెర, ఫిబ్రవరి 19: పూర్వం నుంచి తమ ఆధీనంలో ఉన్న భూములు అధికారుల తప్పిదం వల్ల దేవాలయ భూముల్లోకి చేర్చారని రైతులు ఆరోపించారు. సోమవారం తహసీల్దార్ రజాక్‌వలితో మండలంలోని పెరవలి గ్రామానికి చెందిన మండల టీడీపీ కార్యదర్శి రామాంజనేయులు, మెడికల్ తిమ్మప్ప, జయప్రకాష్ మాట్లాడుతూ పెరవలి గ్రామంలో తమ భూములు పెరవలి రంగనాథ స్వామి దేవాలయ భూములుగా ఆన్‌లైన్‌లో పొరపాటున చూపుతున్నాయని అన్నారు. పూర్వం నుంచి తమ ఆధీనంలో ఉన్న భూములను కంప్యూటర్ ఆపరేటర్ తప్పిదం వల్ల ఇలా చూపుతున్నాయని పేర్కొన్నారు. తమ భూములు తమ పేర్లపై వచ్చేలా సరి చేయాలని కోరారు.

ఉద్యాన పంటలతోనే రైతుల అభివృద్ధి

దేవనకొండ, ఫిబవరి 19 : ఉద్యాన పంటలతోనే రైతుల అభివృద్ధి సాధ్యమని సే ట్రీస్ అధికారి మహిధర్‌రెడ్డి, సీఐ శ్రీనివాసులు అన్నారు.కప్పట్రాళ్ళ గ్రామంలోని తానా భవనంలో రైతులతో వారు సమావేశం నిర్వహించి పండ్లమొక్కల కత్తెరింపు పరికరం ,డ్రమ్ములు ,భూమి మందులను పంపిణి చేశారు. గ్రామంలో 167 ఎకరాలలో 122 మంది రైతులు ఉద్యానపంటలు సాగు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి అబ్దుల్, ప్రోగ్రాం మేనేజరు నారాయణ, గ్రామస్తులు మల్లికార్జున, రవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం : టీడీపీ

గోనెగండ్ల, ఫిబ్రవరి 19: గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనులు చేపడతామని మేజర్ సర్పంచు, టీడీపీ నాయకురాలు హైమావతి అన్నారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 40 లక్షలతో తో గ్రామ మేజర్ సర్పంచు గ్రామంలో పలు వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజి పనులకు సోమవారం భూమిపూజా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పలు వీధుల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇన్ని రోజులు నిధులు లేని కారణంగా పనులు చేపట్టలేదని పేర్కొన్నారు. విడుదల అయిన నిధులతో గ్రామాభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఈవో సతీస్‌కుమార్, టీడీపీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ రమేష్‌నాయుడు, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, దరగలమాబు, కొత్తింటి ఫకృద్దీన్, తిరుపతయ్యనాయుడు, శ్రీధర్, రంగస్వామినాయుడు, నూరహమ్మద్, బారతం రహంతుల్లా, వినోద్ పాల్గొన్నారు.

గోనెగండ్లలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

గోనెగండ్ల, ఫిబ్రవరి 9: మండల కేంద్రంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఆయన హిందుధర్మం కోసం చేసిన సేవలను కొనియాడారు. హిందూ ధర్మాన్ని దేశమంత ఏకతాటిపై తీసుకువచ్చేందుకు ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు. ప్రతి హిందువుకు ఆయన ఆదర్శప్రాయుడన్నారు. ఆయన తల్లిదండ్రులు పెద్దలపై చూపిన గౌరవాన్ని యువకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా శివాజీ చిత్రపటంతో ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మునిస్వామిగౌడ్, ఆదోని పెద్దశంకర్, బజారి, కాకి రమేష్, యశ్వంత్, శంకర్, శివాజీసేనా టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

స్టీల్ ఫ్యాక్టరీలో ప్రమాదం : యువకుడు మృతి

మంత్రాలయం, ఫిబ్రవరి 19: మంత్రాలయం మండలంలోని మాధవరం గ్రామ సమీపంలో మారుతి ఇస్పాట్ అండ్ ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్ మాధవరం స్టీల్ ఫ్యాక్టరీలో మెకానిక్ ఫిట్టర్‌గా పని చేస్తున్న అభిషేక్రా (22) ప్రమాదంలో గాయపడి మృతి చెందాడు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన గాజీపూర్ జిల్లా గోశాపూర్ గ్రామానికి చెందిన మహేంద్ర రామ్ కొడుకు అభిషేక్రా ఫ్యాక్టరీలో పని చేస్తుండగా.. మిషన్‌లో ఇరుక్కొని తీవ్రంగా గాయపడ్డాడు. ఆదోని ఆసుపత్రికి తరలించగా.. కోలుకోలేక సోమవారం మృతి చెందాడు. మృతుని అన్న సునీల్ సాహీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిర్వహించినట్లల మాధవరం హెడ్ కానిస్టేబుల్ వీరేష్ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

పత్తికొండ టౌన్, ఫిబ్రవరి 19: పత్తికొండ మండలం చిన్నహుల్తి గ్రామ సమీపాన హంద్రీ నది వంకన చెట్టుకు ఉరేసుకున్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం అనుమానాస్పదస్థితిలో కనిపించింది. ఈ సంఘటన సోమవారం చోటు చేసుకుంది. చిన్నహుల్తి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు హంద్రీ వంక ఒడ్డున పని చేస్తుండగా.. కుళ్లిపోయిన దుర్వాసన వస్తుండటంతో అటువెళ్లి చూడగా.. ఓ చెట్టుకు వేలాడుతున్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. మృతదేహానికి ముఖం కనిపించకుండా, కాళ్లు తెగిపోయి ఉండటం చూసి ఉపాధి కూలీలు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామ పంచాయతీ సిబ్బందితో మృతదేహాన్ని కిందకు దించి పరిశీలించారు. అనుమానాస్పద స్థితిలో మృతదేహం ఉందని కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పత్తికొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్ ఘటన పై విజిలెన్స్ అధికారుల విచారణ

ఆలూరు, ఫిబ్రవరి 19: ఆలూరు మండలం కరిడిగుడ్డెం గ్రామంలో ఈనెల 13న విద్యుత్‌కు సంబంధించిన పనులు చేస్తుండగా షాక్‌కు గురై వర్కర్ దివాకర్ గాయపడ్డాడు. ఈ ఘటనపై సోమవారం విద్యుత్ శాఖ విజిలెన్స్ ఎస్సై మౌల్య విచారణ చేపట్టారు. ఇందుకు బాధ్యులైన లైన్‌మెన్ చంద్రశేఖర్‌ను సస్పెండ్ చేశారు. అలాగే ఆలూరు ఏఈ లోకేశ్‌కు మెమో జారీ చేసినట్లు ఆలూరు డీఈఈ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

రెండు టన్నుల రాతి దూలం లాగిన ఒంగోలు గిత్తలు

హొళగుంద, ఫిబ్రవరి 19: సిద్ధేశ్వర స్వామి జాతర సందర్భంగా సోమవారం ఉదయం స్వామివారి దేవాలయ ఆవరణలో రెండు టన్నుల రాతి దూలం లాగే పోటీలు నిర్వహించారు. హొళగుందకు చెందిన కరిడి ఆంజినయ్యకు చెందిన ఒంగోలు గిత్తలు రెండు టన్నుల రాతి దూలాన్ని 210 అడుగుల దూరం లాగి ఔరా అనిపించాయి. రైతును భారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు శివశంకర్ గౌడ్ సన్మానించారు.



ఆదోనిలో..

నిరసనలు

● ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడిని ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు

● జర్నలిస్టు, విద్యార్థి, యువజన, రాజకీయ పార్టీల నేతల రాస్తారోకోలు, ధర్నాలు

సీఎం జగన్ సాక్షిగా వైసీపీ అల్లరిమూకలు ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్‌పై మూకుమ్మడిగా హత్యాయత్నం చేయడాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసన గళాలు మారుమోగాయి. జర్నలిస్టులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నేతలు ఆందోళనకు దిగారు. ఆయా మండల కేంద్రాల్లో రాస్తారోకోలు నిర్వహించి నిరసన తెలిపారు. సీఎం జగన్ ఈదాడికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వైసీపీ హయాంలో జర్నలిస్టులపై రోజురోజుకూ దాడులు పెరుగుతున్నాయని.. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి సభలోనే జర్నలిస్టుపై హత్యాయత్నం జరగడం వారి నిరంకుశత్వానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీరు దాడులు చేసేందుకు సిద్ధమైతే.. ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని' సీపీఐ, టీడీపీ నేతలు స్పష్టం చేశారు.



మంత్రాలయంలో..

వైసీపీ రౌడీ మూకలను అరెస్టు చేయాలి

పత్తికొండ టౌన్, ఫిబ్రవరి 19: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులపై నిత్యం దాడులు జరుగుతూనే ఉన్నాయని రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. సీఎం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేసిన వైసీపీ మూకలను తక్షణమే శిక్షించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర నాయకులు రామానాయుడు, ఏపీయుడబ్లూజే నియోజకవర్గ అధ్యక్షుడు షాలురంగడు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజశేఖర్, సీపీఎం మండల కార్యదర్శి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఫొటోగ్రాఫర్ కృష్ణపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం పత్తికొండలోని అంబేడ్కర్ సర్కిల్ నుంచి ఏపీయుడబ్లూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు, టీడీపీ, సీపీఐ, సీపీఎం, జనసేన, ప్రజాసంఘాల నాయకులు నిరసన ర్యాలీ నిర్వహిస్తూ నాలుగు స్తంభాల కూడలికి చేరుకొని రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామలక్ష్మికి వినతి పత్రం ఇచ్చారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు రాజేష్‌గౌడు, ఇర్ఫాన్, నాగరాజు, హనుమంతు, ఓబులేసు, మధు, ఏబీఎన్ ఫక్కీరప్ప, వివిధ పార్టీల నాయకులు రాజాసాహేబ్, డీటీ గోవిందు, కర్నూలు సుధాకర్, గురుదాస్, రామాంజనేయులు, శ్రీనివాసులు గౌడు, దస్తగిరి, న్యాయవాదుల సంఘం నాయకులు రంగస్వామి, సురేంద్ర, రవి, కురువ సంఘం నాయకులు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల : అనంతపురం రాప్తాడు లో వైసీపీ నాయకులు చేపట్టిన సిద్ధం సభలో ఫొటో తీసేందుకు వెళ్లిన ఆంధ్రజ్యోది దినపత్రిక ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణ పై దాడికి పాల్పడిన వైసీపీ అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలని కోరుతూ మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఏపీయూడబ్ల్యుజే సంఘం నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అరగంట పాటు ధర్నా చేపట్టారు. వైసీపీకి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అక్బర్‌బాషా, కట్టుబడి కలీల్‌బాషా, దండుఖాజా, షఫీబాషా, కరుణాకర్, ఈశ్వర్, హమ్మద్‌హుసేన్, రుద్ర, బాబునాయుడు, గజేంద్రరెడ్డి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

వైసీపీ అరాచకాలకు అడ్డూ, అదుపు లేకుండా పోయింది

ఆదోని : అనంతపురంలోని రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ క్రిష్ణపై దాడి వైసీపీ అరాచకాలకు పరాకాష్ట అని జిల్లా పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలకంఠప్ప, జనసేన పార్టీ నాయకుడు తాహెర్ వలి, వామపక్ష పార్టీ నాయకులు సుదర్శన్, లక్ష్మణ్ణ, మండిపడ్డారు. దాడిని నిరసిస్తూ, ఆదోని జర్నలిస్టులు, రాజకీయ పార్టీలు విద్యార్థి ప్రజాసంఘ నాయకులు ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు బత్తిన మల్లికార్జున ఆధ్వర్యంలో మునిసిపల్ మైదానం నుంచి ర్యాలీగా భీమాస్ సర్కిల్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ దాడులకు సీఎం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

ఎమ్మిగనూరులో ప్రదర్శన

ఎమ్మిగనూరు : ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకల దాడిని ఖండిస్తూ ఎమ్మిగనూరులో ఏపీయూడబ్ల్యుజే ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్, న్యూడెమొక్రసీ, ఏఐకేఎంఎస్, బీఎస్పీ, మాలమహానాడు పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. స్థానిక పాత తహసీల్దార్ కార్యాలయ ఆవరణం నుంచి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. సర్కిల్‌లో బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించి తహసీల్దార్ శేషారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఏపీయూడబ్ల్యుజే తాలుక అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసనాయుడు, చిన్నాకుల నాగరాజు, పట్టణ అధ్యక్షులు పరమేష్, టీడీపీ పట్టణ అధ్యక్షులు సుందరరాజు, మాజీమున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య చౌదరి, కౌన్సిలర్ దయాసాగర్, కదిరికోట ఆదెన్న, సీపీఐ రంగన్న, సీపీఎం రాముడు, ఏసేపు, రవికుమార్, భాస్కర్, సత్యన్న, బాలరాజు,ఎర్రన్న,హనీఫ్, మాల నరసన్న, నరసింహులు, కిరణ్, కాశీం నాయుడు మాట్లాడారు.

ఏపీజేఎఫ్ రాస్తారోకో

ఏపీజేఎఫ్ తాలుకా అధ్యక్షుడు కేఎండీ ఫారుక్ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్‌లో రాస్తారోకో నిర్వహించారు. ట్రాఫిక్ పెద్ద ఎత్తున స్తంభించడంతో పోలీసులు ఏపీజేఎఫ్ నాయకులను బలవంతంగా తరలించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిప్రం ఇచ్చారు. జాప్ అధ్యక్షుడు రజాక్, ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు షబ్బీర్, ప్రజాసంఘాలు, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు రంగన్న, తిమ్మగురుడు, నూర్, శంకర్,నరసన్న, వీరేష్‌యాదవ్, మహేంద్ర బాబు, రాజులు పాల్గొన్నారు.

కౌతాళం : ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీక్రిష్ణ పై వైసీపీ రౌడీ మూకలు దాడులు చేయడం దుర్మాగపు పాలనకు నిదర్శనమని ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు విజయ్ అన్నారు. దాడికి నిరసనగా మండల ఏపీయూడబ్ల్యూజే మండల నాయకులతో కలసి కౌతాళంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజానందు, రాజాబాబు, కావలి ఈరన్న, భీమయ్య ఉన్నారు.



కోసిగిలో..



హొళగుందలో..



కౌతాళంలో..



దేవనకొండలో..



గోనెగండ్లలో..



పెద్దకడుబూరులో..

జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య

దేవనకొండ : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై వైసీపీ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని టీడీపీ నాయకులు రాజశేకర్‌గౌడ్, రాజసాబ్, సీపీఎం జిల్లానాయకులు వీరశేకర్, సీపీఐ మండల కార్యదర్శి నర్సారావ్, లోక్‌సత్తా నియోజకవర్గ ఇన్‌చార్జి రాందాస్‌గౌడ్, ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు పురుషోత్తంగౌడ్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి తహసీల్దార్‌కు విన్నతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజగోపాల్‌గౌడ్ ,నాగేశ్వరరావు, భాస్కర్, తిమ్మప్ప, విలేకర్లు చిన్నకాశీం, జగదీష్, దస్తగిరి ,సోమన్న, బాబు, వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి : ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేసే జర్నలిస్టులపై దాడులు చేయడం అమానుషమని టీడీపీ నాయకులు వల్లె వెంకటేశ్, సత్య, విలేకరుల సంఘం మండల అధ్యక్షుడు నాగేంద్ర, సీపీఎం మండల అధ్యక్షుడు శ్రీరాములు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులపై దాడులు అమానుషమని ధర్నా నిర్వహించి వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్‌కు వినతి పత్రం అందించారు.

మద్దికెర : ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ అల్లరి మూకలు దాడులకు నిరసనగా ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఏపీయుడబ్లూజే జర్నలిస్టు సంఘం అధ్యక్షులు కే.వీరశేఖర్, తాలుకా తెలుగు యువత అధ్యక్షుడు ఈడిగ చంద్రశేఖర్ గౌడు, జిల్లా టీడీపీ నాయకులు ఎల్.లక్ష్మీనారాయణ, మండల సీపీఐ కార్యదర్శి నాగరాజు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పెరవలి పాల్గొన్నారు.

మీడియా పై దాడులు అమానుషం

ఆలూరు : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ నాయకులు దాడి అమానుషమని ఏపీయూడబ్ల్యూజే, వివిధ ప్రజాసంఘాల నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలూరు మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం శివప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి సురేంద్ర, తెలుగు యువత తాలుకా కార్యదర్శి బండారు మారుతి, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, కోట్ల యూత్ రాము, సీపీఎం, సీపీఐ నాయకులు నారాయణ స్వామి, షాకీర్, గోపాల్, భూపేష్, రామాంజనేయులు మద్దతుగా నిలిచారు. మీడియా పై జగన్ ప్రభుత్వం దాడులు చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ విజయకుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

కోసిగి : ఏపీయుడబ్లూజే జిల్లా సహాయ కార్యదర్శి హనుమేష్, సీపీఐ, సీపీఎం, టీడీపీ నాయకులు గోపాల్, రాముడు, జ్ఞానేష్, ముత్తురెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజు ఆధ్వర్యంలో కోసిగిలోని వాల్మీకి సర్కిల్‌లో ఏపీయుడబ్లూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుపై దాడికి నిరసనగా పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఆర్ఐ శ్రీరాములకు ఏపీయుడబ్లూజే నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఏపీయుడబ్లూజే తాలుకా ఉపాధ్యక్షుడు శ్రీరామ్, పాల్గొన్నారు.

హొళగుంద: ఏపీయూడబ్ల్యూజే హొళగుంద మండల గౌరవ అధ్యక్షుడు అమీర్ సాబ్, బీజేపీ నాయకులు చిదానంద, సీఐటీయూ మండల అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో తాహసీల్దార్ కార్యాలయం ముందు నిరసనన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

వెల్దుర్తి : ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్టు శ్రీకృష్ణ పై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఏపీయూడబ్ల్యూజే మండల సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ శివశంకరప్పకు వినతి పత్రం అందజేశారు. సుదర్శన్‌రెడ్డి, తాజ్‌బాబా, ఓమేంద్ర, అమీర్, చంద్రశేఖర్, ఈశ్వరయ్య, మారెన్న, రాజు, శేఖర్, దస్తు, రామాంజనేయులు పాల్గొన్నారు.

రాఘవేంద్ర సర్కిల్‌లో ధర్నా

మంత్రాలయం : ఏపీయుడబ్లూజే తాలుకా అధ్యక్షుడు జయరాజు, ప్రధాన కార్యదర్శి హుశేనీ, కోశాధికారి సాబువలి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సూర్యనారాయనాచార్ ఆధ్వర్యంలో స్థానిక రాఘవేంద్ర సర్కిల్ వద్ద జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కూర్చుని వైసీపీ గూండాలను అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీధర్‌మూర్తికి వినతి పత్రం అందజేశారు. నాయకులు రాఘవేంద్రగౌడు, గోవిందు, రానోజీ రావు, రామస్వామి, భీమరాయ, నాగరాజు, శివ, బసప్ప పాల్గొన్నారు.

నందవరం : తహసీల్దార్ కార్యాలయం ఎదుట జర్నలిస్టు సంఘాలు, సీపీఐ, టీడీపీ నాయకులు ధర్నా నిర్వహించారు. జర్నలిస్టుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు పంపన్నగౌడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేయేంద్ర, టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, తెలుగు ఈరన్న, శ్రీనివాసులు, పాత్రికేయులు ఉరుకుందు, విశ్వనాథ్, కాశీం పాల్గొన్నారు

కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం : తిక్కారెడ్డి

మంత్రాలయం, ఫిబ్రవరి 19: మంత్రాలయంలో టీడీపీ కార్యకర్త కరణం రామారావు కుమారుడు కరణం రమేష్ (24) మృతి చెందడం పార్టీకి తీరనిలోటని, వారి కుటుంబానికి అండగా ఉంటామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. సోమవారం రమేష్ మృతి విషయం తెలుసుకున్న తిక్కారెడ్డి రమేష్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించి రమేష్ కుటుంబాన్ని ఓదార్చారు. కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పన్నగ వెంకటేశ్, పూజారి వ్యాసరాజాచార్, గోపాలకృష్ణ స్వామి, అశోక్ రెడ్డి, విజయరామిరెడ్డి, గుర్రాజు శెట్టి, యేబు, రవి, తదితరులు పాల్గొన్నారు.



కరణం రమేష్ భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న తిక్కారెడ్డి

అరాచక పాలన సాగుతోంది

● మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

ఆదోని, ఫిబ్రవరి 19: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచక, విధ్వంస పాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వందల కోట్లు ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతూ, జగన్ చెబుతున్న అసత్యాల నిగ్గుతేల్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు కాదు. దమ్ముంటే బహిరంగ చర్చకు జగన్ సిద్ధమా...? అని ప్రశ్నించారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్కఛాన్సే జగన్‌కు చివరి ఛాన్స్ కానుందని అన్నారు. ఓటమిపై జగన్‌కు స్పష్టత రావడంతో మళ్లీ ప్రజలను ఏమార్చడానికి పరదాలు కాస్తా పక్కకు జరిపి ఎన్నికల ముందు రోడ్డెక్కాడని దుయ్యబట్టారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్టీసీ, స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారన్నారు. సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్ రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఫ్రెస్టేషన్‌తో దాడులు ఎందుకు చేశారని నిలదీశారు. ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాధుడుతో ఒక్కో కుటుంబం పై రూ.8 లక్షల భారం మోపడం నిజమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరగొట్టడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

కర్ణాటక మద్యం పట్టివేత

● వంద బాక్సుల కర్ణాటక మద్యం, ట్రాక్టర్ సీజ్

● సెబ్ సిబ్బందికి నగదు రివార్డులు

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 19: సెబ్ జిల్లా సూపరిండెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు సెబ్ సీఐ భార్గవ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం దాడులు నిర్వహించి భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నారు. సెబ్ సూపరిండెంట్ తెలిపిన వివరాల మేరకు.. కాచాపురం గ్రామానికి చెందిన బోయ ఈరన్న, కాచాపురం రాజశేఖర్ రాయచూరు జిల్లా గిలకసూగూరు గ్రామం నుంచి అక్రమంగా ఓ ట్రాక్టర్‌లో 100బాక్సుల్లో 9600 టెట్రాపాకెట్లు ఒరిజినల్ చాయిస్ విస్కీ మద్యాన్ని తరలిస్తుండగా దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఈరన్న, రాజశేఖర్‌ను అరెస్టు చేసి వారినుంచి ట్రాక్టర్‌ను, వంద బాక్సులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే అక్రమ మద్యం రవాణాలో సంబంధం ఉన్న గిలకసూగూరుకు చెందిన మద్యం దుకాణం మేనేజర్ కృష్ణ, రాధమ్మ, జొల్లయ్య, లక్ష్మన్న, నరసప్పలపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. భారీగా కర్ణాటక మద్యం పట్టుకోవడంతో ఎమ్మిగనూరు సెబ్ సీఐ భార్గవరెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది లక్ష్మన్న, భరత్, గోపాల్‌కు నగదు రివార్డులను అందజేసి అభినందించారు. దాడుల్లో నరసింహారెడ్డి, ఇందుమతి పాల్గొన్నారు.

నేడు శ్రీమఠంలో పూజలు బంద్

మంత్రాలయం, ఫిబ్రవరి 19 : మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో మంగళవారం ఏకాదశి సందర్భంగా బృందావనంకు నిత్యం జరిగే అభిషేకాలు, అలంకరణ, నిత్య అన్నదానం, రథోత్సవాలు ఊరేగింపు, పరిమళ ప్రసాదం బంద్ చేస్తారు. పీఠాధిపతులు సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో కేవలం బృందావనానికి నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం నిర్వహించి మూలరాములకు పూజలు చేసి మహా మంగళ హారతులు ఇస్తారు.

సాఫ్‌నెట్ చైర్మన్‌గా మాచాని వెంకటేష్

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 19: సొసైటీ ఫర్ ఆంధ్రప్రదేశ్ నెట్ వర్క్స్ చైర్మన్(సాఫ్‌నెట్)గా ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన మాచాని వెంకటేష్‌ను నియమిస్తు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. గతంలో మాచాని వెంకటేష్‌ను ఎమ్మిగనూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్తగా ప్రకటించింది. అయితే పార్టీ జరిపిన సర్వేలో మాచాని వెంకటేష్‌కు అనుకూలంగా రాలేదు. దీంతో మాచాని వెంకటేష్ స్థానంలో కొత్త ఇన్‌చార్జీగా మాజీ ఎంపీ బుట్టా రేణుకను ప్రకటించడంతో పాటు మాచాని వెంటేష్‌కు రాష్ట్ర స్థాయి చైర్మన్‌గా నియమిస్తామని హామీ ఇచ్చింది. దీంతో నేడు మాచాని వెంకటేష్‌ను సాఫ్‌నెట్ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేయడంతో ఆయన వర్గం హర్షం వ్యక్తం చేస్తోంది.

భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

గోనెగండ్ల, ఫిబ్రవరి 19: గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ నిర్మించే భవనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో అరగంట పాటు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. జనసేన తాలూకా మీడియా ఇన్‌చార్జి గానుగ బాషా, మాలిక్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల ముందు ఆర్‌అండ్‌బీ నిధులతో నూతన భవనాలు నిర్మాణం చేస్తున్నారని, పనులు నాసిరకంగా జరుగుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు కలుగజేసుకొని నాణ్యాత ప్రమాణాలు పాటించేలా చూడాలని కోరారు. ఖాసింసాహెబ్, మునిస్వామి, మహమ్మద్‌హుస్సేన్, సుబాన్, ఖాసిం, రవికుమార్, దూదపీర, ఇస్మాయిల్, అలిబాషా, రంగస్వామి, శ్రీరామ్, మైబున్‌బాషా పాల్గొన్నారు.

ముగతిలో తెలుగు రాష్ట్రాల స్థాయి భజన పోటీలు

నందవరం, ఫిబ్రవరి 19: మండల పరిధిలోని ముగతి గ్రామంలో తెలుగు రాష్ట్రాలకు భజన పోటీలను మంగళవారం నిర్వస్తున్నట్లు నిర్వాహకులు మెడికల్ శ్రీను, తారకరాముడు, రామంజీనేయులు తెలిపారు. గెలుపొందిన జట్లకు వరుసగా రూ 20,016, రూ 15,016, రూ 10,016, రూ 8,016, రూ 6,016, రూ 3,016, 2, 516, రూ 2,016 ఉంటాయని తెలిపారు. వివరాలకు 9100852150, 9951927660 సంప్రదించారు.